# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, తెలంగాణ 25 మే 2025


# హుజురాబాద్ ఆసుపత్రి తీరు మారేనా..

## ప్రభుత్వ వైద్యానికి వస్తే ప్రైవేట్ కు తరలింపు..

### కలెక్టర్ నివేదిక మేరకు సూపరిండెండెంట్ బదిలీ

### ఆసుపత్రి ఆర్ఎంవోపై వేటు





జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్) సామాన్యునికి అందుబాటులో ఉండి వైద్యం చేయాల్సిన వైద్యులే ప్రవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం చుట్టూ ఉన్న గ్రామాలకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పెద్దదిక్కు. వంద పడకల ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నప్పటికీ వచ్చిన రోగులను పట్టించుకోకుండా నామమాత్రపు పరీక్షలు చేసి కొంతమంది డాక్టర్లు వారికి ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రైవేటు హాస్పటల్ నడుపుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ప్రవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారని తెలియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారిని తొలగించడం జరిగింది. ఆసుపత్రిలో ఈ తతంగం అంతా జరుగుతున్న పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న సూపరిండెండెంట్ రాజేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ నివేదిక మేరకు హైదరాబాద్ కమిషనరేట్కు అటాచ్ చేశారు. హుజురాబాద్ ఆర్ఎంవోగా పనిచేస్తున్న సుధాకర్ రావు మొదటినుండి వివాదాస్పదంగానే వ్యవహార శైలి ఉంది. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసినప్పుడు ఇదే ధోరణిని ప్రవర్తించడంతో గతంలో సస్పెండ్ కావడం జరిగింది. ఆర్ ఎం ఓ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రావు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ అక్కడికి వచ్చిన రోగులను తన ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఆసుపత్రి సూపరిండెంట్ గా ఉన్నప్పటికీ అన్నీ తానై ఆర్ఎంవో నడిపించేవాడని పలువురు బహిరంగంగానే చర్చించుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల తీరు మారకపోవడంతో ప్రజలు నానారకాల ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదిక మేరకు ఉన్నతాధికారులు ఆర్ఎంవోగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**సూపరింటెండెంట్గా డాక్టర్ నారాయణరెడ్డి ....**
హుజురాబాద్ సూపరిండెంట్ గా ఉన్న డాక్టర్ రాజేందర్ రెడ్డిని వైద్య ఆరోగ్యశాఖ కమిషనరేట్ కు అటాచ్ చేశారు రాజేందర్ రెడ్డి సూపరింటెండెట్గా సుమారు గత మూడేళ్లుగా కొనసాగారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ మత్తు వైద్యుడిగా కొనసాగుతున్న నారాయణరెడ్డిని ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నారాయణరెడ్డి రాకతోనైనా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారుతుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ నూతనంగా విధులు నిర్వహిస్తున్న నారాయణరెడ్డి కి పలువురు నాయకులతో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణరెడ్డి ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత హాస్పటల్ రూపురేఖలు మారుస్తారని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా హాస్పటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి గతంలో ఉన్న చెడు పేరును తొలగిస్తారని ఆశిద్దాం.

### ముల్కనూర్ సొసైటీలో

# ఎన్నికల నగరా..!

## ప్రత్యర్థి వర్గం పట్టు నిలుపుకుంటుందా..?

## ఐదు డైరెక్టర్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల



**భీమదేవరపల్లి మే 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ కోపరేటివ్ సొసైటీ లో శనివారం రోజు ఎన్నికల అధికారి కే. కోదండరాములు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి చైర్మన్గా ఉన్న ఈ ముల్కనూర్ కోపరేటివ్ సొసైటీలో మొత్తం 15 డైరెక్టర్ స్థానాలు ఉండగా సొసైటీ బైల ప్రకారం 5 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికల అధికారి నోటిఫికేషన్ విడుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సొసైటీలో డైరెక్టర్ స్థానాలకు ప్రత్యర్థి వర్గం పోటీ చేస్తూ వస్తున్నారు గాని, రైతుల విశ్వాసం పొంది డైరెక్టర్ స్థానాలు గెలవలేక పోతున్నారు. ఈసారైనా తమ ఉనికిని చాటుకుంటారో, ఎప్పటిలాగే నామమాత్రపు పోటీ ఇచ్చి ప్రస్తుత చైర్మన్ ప్రవీణ్ రెడ్డి వర్గానికి గెలుపు కలిగేలా చేస్తారో ముందు తెలుస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం జూన్ 16న నామినేషన్ దాఖలు, 17న స్క్రూటీని, 18న నామినేషన్ విత్ డ్రా, జూన్ 27న ఎన్నికలు జరుగుతున్నాయి.

## సరస్వతీ పుష్కరాలలో భారీగా ట్రాఫిక్ జామ్ క్రమబద్ధీకరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్మే 24,( నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వర క్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతీ పుష్కరాలకు పదవరోజు శనివారం భక్తులు అధికంగా రావడంతో మహాదేవపూర్ కాళేశ్వరం రహదారిలో సుమారు తొమ్మిది కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి కాళేశ్వర క్షేత్రంలోని పార్కింగ్ స్థలాలన్నీ బురదమయం కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీంతో రంగంలోకి దిగిన భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లు యుద్ధ ప్రాతిపదికన కొన్ని చర్యలు చేపట్టారు. శనివారం వేలాది వాహనాలు లక్షల మంది భక్తులు తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రత్యక్షంగా ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రామచందర్ రావు తో కలిసి కాళేశ్వరం నుండి అన్నారం క్రాస్ వరకు సుమారు 7 కిలోమీటర్లు వర్షంలో తడుస్తూ సిబ్బందికి వాకి టాకీ ద్వారా సూచనలిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మరో రెండు రోజులు భక్తుల తాకిడి మరింతగా ఉండే అవకాశాలు ఉన్నాయని సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ప్రమాదాలు జరగకుండా సురక్షిత ప్రయాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన

## నగర అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలి

**- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**- నగరంలో పలు ప్రాంతాలను పరిశీంచిన ఎమ్మెల్యే, కలెక్టర్, మేయర్, మున్సిపల్ కమిషనర్**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ పరిధిలోని యాదవ నగర్ పెట్రోల్ పంప్ మూలమలుపు, పెద్దమ్మ గడ్డ మూల మలుపు, భద్రకాళి దేవస్థానానికి సంబంధించిన పార్కింగ్ స్థలాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్ అండ్ బి, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. భద్రకాళి దేవస్థానం ఆవరణలో వాహనాల పార్కింగ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్ సూచించారు. కుడా పీవో అజిత్ రెడ్డి, హౌసింగ్ పీడీ రవీందర్, ఈఈ భీమ్ రావు, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## సి.సి.ఎల్.ఎ. కమీషనర్ నవీన్ మిట్టల్



మంచిర్యాల ప్రతినిధి, మే 24 (నినాదం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన జరుగనున్న గ్రామపాలన అధికారుల రాత పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని సి.సి.ఎల్.ఎ. కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి లోటుపాట్లకు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బంధీగా పరీక్ష నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పరీక్షలో మాస్ కాపీయింగ్, ఇతర ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో కృషి చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గ్రామపాలన అధికారుల పరీక్ష కొరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లపై చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేని విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, హెల్త్ కిట్లు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ, మండల తహశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకురావడం, ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాల కల్పన, సరిపడా సిబ్బందిని నియామకం, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియ అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశీకులు, సిట్టింగ్ స్క్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. జిల్లాలో నిర్వహించే పరీక్షకు 155 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బి. ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని తెలిపారు. జిల్లాలో గ్రామపాలన పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముగిసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం



కరీంనగర్, మే 24(నినాదం న్యూస్) ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని వారి పాత్ర విశిష్టమైనదని జిల్లా విద్యాధికారి సిహెచ్వీఎస్ జనార్దన రావు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర విడదీయలేదని అభివృద్ధికి నాంది అని కొనియాడుతూ ఉపాధ్యాయులు నేటి సమాజంలో వెలువడుతున్న పలు మార్పులకనుగుణంగా విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని మరియు నూతన పద్ధతులను అవలంబిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు.
ఉపాధ్యాయులందరూ ఉత్తమమైన వారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పలు అనుభవాలను విషయాలను వృత్తిలో సక్రమంగా అమలు పరచడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. జిల్లా పరిపాలనాధికారి పామెల సత్పత్తి ఐఏఎస్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర విద్యాశాఖ వారి సమన్వయంతో మన కరీంనగర్ జిల్లాలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదని ఇది చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అదే విధంగా మొదటి దశకు రెండో దశకు అన్ని రకాలుగా సౌకర్యాలను కల్పించి ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని సమాజానికి ఏదో రకమైన సేవ చేయాలన్న తపనతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు కార్యక్రమాలలో భాగంగా మీ అందరికీ అవకాశాన్ని కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలుపుతూ అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన తను సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని చెప్పారు. ఉపాధ్యాయులు సమాజంలో ఉత్తమంగా వ్యవహరించడమే కాకుండా విద్యార్థుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసే యంత్రాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించినందుకు గాను నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు .అత్యుత్తమ ప్రతిభతో ఉత్తమంగా వ్యవహరించిన పలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలు మండలాల విద్యాధికారులు, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరుకల నాంచారమ్మా ఆలయ కమిటీ చైర్మన్ గా విద్యాసాగర్

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామాంజాపూర్ గ్రామంలో కాకతీయులు నిర్మించిన 800 సంవత్సరాల నాటి ఎరుకల కుల దైవం ఎరుకల నాంచారమ్మా దేవాలయ కమిటి చైర్మన్గా కూరాకుల విద్యాసాగర్ను నియమించారు. ములుగు జిల్లా ఏకలవ్య ఎరుకల ఐక్య వేదిక జిల్లా నాయకులు, భూపాలపల్లి ఎరుకల సంఘ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘ నాయకులు కూతడి కుమార్, కూతడి రాములు, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉషా కిరణ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆదేశాల మేరకు కూరాకుల విద్యా సాగర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కూరాకుల విద్యా సాగర్ మాట్లాడుతూ ములుగు, భూపాలపల్లి జిల్లా ఎరుకల కులస్తులు తనపై నమ్మకంతో రామాంజపూర్ ఎరుకల నాంచారమ్మా నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, 3 సంవత్సరాల కాలంలో నాంచారమ్మా దేవాలయన్ని అభివృద్ధి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎరుకల సంఘ రాష్ట్ర నాయకులకు ములుగు, భూపాలపల్లి జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేకాట రాయుళ్ళ పై టాస్క్ఫోర్స్ దాడులు తొమ్మిది మంది అరెస్ట్



కరీంనగర్, మే 24(నినాదం న్యూస్) గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరువెల్ల గ్రామంలో మూడు ముక్కల పేకాట ఆడుతున్న స్థావరం పై టాస్క్ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి 9 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరార య్యారు. వారి వద్ద నుండి రూ. 25,470/- నగదుతో పాటు పేకాట ఆడేం దుకు ఉపయోగించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది పరువెల్ల గ్రామ శివారులోని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మూడు ముక్కల పేకాట స్థావరంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూ దరులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడగా, మరో ముగ్గురు పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో అక్కడి నుండి పారిపోయారు. పట్టుబడిన వారి నుండి స్వాధీ నం చేసుకున్న నగదు, పేకాట సామగ్రిని తదుపరి చర్యల నిమిత్తం గన్నేరు వరం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## దిగ్విజయంగా తానాకాన్ 2025 కార్యక్రమాలు



**కరీంనగర్, మే 24(నినాదం న్యూస్)**
తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ డాక్టర్స్ అసోసియేషన్ 2025 రాష్ట్ర వ్యాప్త రెండు రోజుల కాన్ఫరెన్స్ ను అతిరథ మహాశయులైన డాక్టర్స్ చే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. శనివారం రోజు కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్పెషాలిటీ డాక్టర్స్ తమ యొక్క ప్రస్తుత సమకాలీన వైద్య విధానాలను డెలిగేట్స్ కి విశదీకరిస్తూ, అవగాహన పెంపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండిచేరి లోని నాయర్ కారికల్ మెడికల్ కాలేజ్ నుండి విచ్చేసిన డాక్టర్ విజయ్ కుమార్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ గూర్చి క్లుప్తంగా తెలియపరిచినారు. ఈ సందర్భంగా తెలంగాణా లోని వివిధ జిల్లాల నుండి 900 డాక్టర్స్ పాల్గొని వైద్య విద్యలోని నూతన ఒరవడుల గూర్చి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో డాక్టర్స్ ఎలగందుల శ్రీనివాస్ ఆర్గనైజేషన్ చైర్మన్, అరుణ్ కటారి ప్రెసిడెంట్ ఎలెక్ట్ తానా తెలంగాణ స్టేట్, చాట్ల శ్రీధర్, రాజకుమార్, మంగీలాల్, సునీల్ రెడ్డి, మహేష్, సూర్యనారాయణ రెడ్డి, జగన్ మోహన్రావు, బి.ఎన్.రావు, విజేందర్ రెడ్డి, టీకేకే నాయుడు, లక్ష్మణ్, నాగ రఘురాం, విజయ మోహన్ రెడ్డి, శ్రీలత రెడ్డి, శైలజ, మమతారెడ్డి, వై. నరేంద్ర, వి.జయరాం, ఇ. శైలజ, శేష శైలజ, రవికాంత్, రమణాచారి, రామ్ కిరణ్ ఇతర ప్రముఖ డాక్టర్స్ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దు




నేరేడుచర్ల మే 24(నినాదం న్యూస్) యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు శనివారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని కేపాసిటీ బిల్డింగ్ టీచర్ కార్యక్రమం లో సైబర్ నేరాల నియంత్రణ, షిటీమ్, మత్తు పదార్థాలతో అనర్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత గంజాయి గుట్కాలకు అలవాటై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పవద్దన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, రిసోర్సు పర్సన్ సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, షఫీ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు: జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్




**జమ్మికుంట, మే 24 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణ మండల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. శనివారం రెండో విడత దళిత బంధు రావడంలేదని హుజురాబాద్ లో జరిగే నిరసన కార్యక్రమానికి పట్టణ ప్రజలను తీసుకొని పోవడానికి ప్రయత్నించిన దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి సురేష్, మంద రాజేష్ బండారి ప్రశాంత్ అనే వ్యక్తులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు సిఐ వెల్లడించారు. పోలీసుల అనుమతి లేకుండా ఇలాంటి సభలు సమావేశాలు నిర్వహించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి ప్రయత్నాలు చేసినా కఠినంగా శిక్షించాల్సి ఉంటుందని సిఐ తెలిపారు.

**అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.. దళిత బంధు సాధన సమితి నాయకులు..**

హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు న్యాయంగా రావలసిన రెండో విడత దళిత బంధు నిధుల కోసం హుజురాబాద్ లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళుతున్నామని సమాచారం మేరకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దారుణమని దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి సురేష్ మంద రాజేష్ బండారి ప్రశాంత్ అన్నారు. అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని రెండో విడత నిధులు విడుదల అయ్యే వరకు దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 25 మే 2025


# ఆన్ లైన్‌లోనే పార్కింగ్ ఏరియా

- ఎస్పీ ఆదేశాలు భేఖాతార్
- రోడ్డుపైనే ఇసుక లారీలు
- చుంచుపల్లి ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- రాకపోకలకు అంతరాయం
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టింపులేని అధికారులు





**మంగపేట, మే24 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ఇసుక రీచ్ వద్దకు ఇసుక లోడింగ్ కోసం వచ్చే వందలాది లారీలను రోడ్డు పైనే నిలుపుతుండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లోడింగ్ కోసం వచ్చే ఇసుక లారీల పార్కింగ్ విషయంలో చుంచుపల్లి ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు నిబంధనలకు తిలోదకాలిస్తున్నారని, ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక రీచ్ వద్ద ఇసుక లోడింగ్ కోసం వచ్చిన లారీలను కేటాయించిన పార్కింగ్ ఏరియాలో కాకుండా బూర్గంపహాడ్ ఏటూరునాగారం ప్రధాన రహదారిపైనే గంటల తరబడి నిలిపి ఉంచడంతో కిలోమీటర్ల మేర వందల సంఖ్యలో లారీలు రోడ్ల మీదనే బారులు తీరి ఉంటున్నాయి. ఇసుక రీచ్ నిర్వాహకులు నిభందనల మేరకు పార్కింగ్ స్థలం కేటాయించకపోవడం, వచ్చిన లారీలకు అనుగుణంగా లోడ్ చేయకపోవడంతో లారీలు రోడ్డు పైనే ఉంటున్నాయి. దీంతో ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతుండగా, ప్రయాణికులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్ని సందర్భాలలో అత్యవసర వాహనమైన అంబులెన్స్ కు కూడా దారి లేని పరిస్థితి. ఇసుక లోడు కోసంవచ్చే లారీలను రోడ్డుపై నిలపవద్దని, నిభందనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సాక్షాత్తు జిల్లా ఎస్పీ జారీ చేసిన ఆదేశాలను ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు ఏ మాత్రం పట్టించుకోకుండా పెడ చెవిన పెట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు సైతం వినవస్తున్నాయి.

**పట్టింపులేని అధికారులు..**

ఇసుక లోడింగ్ కోసం వచ్చిన లారీలను పార్కింగ్ ఏరియాలో కాకుండా రోడ్డుపైనే కిలోమీటర్ల మేర గంటల కొద్దీ నిలిపి ఉంచడంతో ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగడమే కాకుండా మూల మలుపుల వద్ద కూడా లారీలను నిలపడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద గుట్టలను తల దన్నే విధంగా రోడ్డు మార్జిన్ కూడా వదలకుండా రోడ్డు ప్రక్కనే ఇసుక డంపింగ్ చేయడమే కాకుండా టీజీఎండీసీ, రవాణా శాఖ నిభంధనలును తుంగలో తొక్కి విచ్చల విడిగా, ఇష్టారాజ్యంగా రోడ్ల పైనే ఇసుక లారీలను నిలుపుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు " మామూలు " గా ఉండడం పలు విమర్శలకు తావిస్తుంది.

## ఆన్‌లైన్ లోనే పార్కింగ్ ఏరియా



**ఎల్వీ ముత్యాలు (సిపిఎం పార్టీ జిల్లా నాయకులు)**

ఇసుక రీచ్ కేటాయించే సమయంలో పార్కింగ్ ఏరియా ఉంటేనే ఇసుక రీచ్ నిర్వాహణకు అనుమతి ఇస్తారు. అయితే ఇసుక రీచ్ ( క్వారీ ) విషయంలో పార్కింగ్ ఏరియా అనేది కేవలం ఆన్ లైన్ లో మాత్రమే కనిపిస్తుంది. ర్యాంపు వద్ద మాత్రం పార్కింగ్ ఏరియానే లేకపోవడంతో ఇసుక లోడింగ్ కోసం వచ్చే లారీలను రోడ్డు పైనే నిలుపుతున్నారు. వందలాది లారీలు రోడ్డు పైనే ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇసుక లోడింగ్ కోసం రోడ్డు పైనే లారీలను ఉంచి ఇసుక లోడింగ్ చేస్తుండడంతో వాహనదారుల, ప్రయాణికుల కండ్లలో ఇసుక పడుతుండడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇసుక లారీలను రోడ్లపై నిలపవద్దని జిల్లా ఎస్పీ గతంలో ఆదేశాలు జారీ చేసినా ఆ ఆదేశాలను ఇసుక రీచ్‌రైజింగ్ కాంట్రాక్టర్లు భేఖాతార్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇసుక లోడింగ్ కోసం వచ్చే లారీలను రోడ్లపై కాకుండా పార్కింగ్ ఏరియాలో నిలిపేలా చర్యలు తీసుకోవాలి. లేని ఎడల ప్రజల సహకారంతో ఇసుక రీచ్ వద్ద, టీజీఎండీసీ పీఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

# అడవుల నుంచి ఆదివాసులను పంపడమే మోడీ సర్కార్ లక్ష్యం

- ఎన్కౌంటర్ పేరుతో ఆదివాసులపై గురి
- మావోయిస్టులపై తుపాకీ తూటాలు
- గుట్టలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్



**కోదాడ,మే 24(నినాదం న్యూస్) :** అడవులను కార్పొరే:ట్ సంస్థలకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని, ఎన్కౌంటర్ పేరుతో ఆదివాసులను చంపడం సరి కాదని, కోదాడ వామపక్ష ,ప్రజాసంఘాలు మండిపడ్డాయి.మావోయిస్టులపై హత్యా కాండను ఆపాలంటూ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అడవి సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో మోడీ ప్రభుత్వం మావోయిస్టులను, ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్ చేయడం సరికాదని అన్నారు.. మావోయిస్టుల పార్టీ లేకుండా చేయాలనే లక్ష్యంతో మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని మసి పూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 పైగా దళ సభ్యులను పోలీసు బలగాలు చుట్టుముట్టి చంపడం ఆనవాయితీగా మారిందన్నారు. భారత రాజ్యాంగాన్ని విరుద్ధంగా, ప్రధానమంత్రి హోదాలో ఉండి ఎక్స్ లో ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు.. ఎన్కౌంటర్ పేరుతో మావోయిస్టులను, ఆదివాసులను చంపడం వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, టీపీజేఏసీ కన్వీనర్ ముత్తవరపు రామారావు, జి ఎల్ యన్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐ ఎఫ్ టీ యు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, రమేష్, నాగేశ్వర్ రావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష స్థానం కోసం ఆశావాహులు

- మళ్ళీ జయరాం రెడ్డికే చాన్స్ ? • కష్టపడే గుణం
- కార్యకర్తలకు ధైర్యం • ప్రజలతో మమేకం



**మంగపేట, మే24 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడి విషయంపై మంగపేట మండలంలో గత కొద్ది రోజులుగా ముమ్మర చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్ష స్థానం కోసం మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 15 మంది అధిష్టానంకి దరఖాస్తు చేసుకున్నారు. అధ్యక్ష పదవి దక్కించుకోవడం కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నా ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న మైల జయరాం రెడ్డికే మళ్ళీ చాన్స్ దక్కుతుందని మండలంలో చర్చ జరుగుతుంది. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఎక్కువ స్థానాలు ఎస్టీ సామాజిక వర్గానికే దక్కే అవకాశం ఉంటుం దని, అదే విధంగా మంగపేట జడ్పీటీసీ రొటేషన్ పద్ధతిలో ఈ సారి ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అయ్యే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతుంది. ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని జయరాం రెడ్డినే మళ్ళీ అధ్యక్షుడిగా కొనసాగిస్తారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

**కలిసి వచ్చే అంశాలు..**

కష్టపడే గుణం, కార్యకర్తలకు నేనున్నా అంటూ ఇచ్చే భరోసా, నిత్యం ప్రజలతో మమేకమవడం, మండలంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో జయరాం రెడ్డికి సత్సంబంధాలు కలిగి ఉండడం జయరాం రెడ్డికి కలిసి వచ్చే అంశం. పార్టీ అధికారంలో లేని సమయంలో, కష్ట కాలంలో సైతం పార్టీని కాపాడిన తత్వం జయరాం రెడ్డిది. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న దశాబ్దకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎంఎల్ఏలు, పెద్ద పెద్ద లీడర్లు సైతం గులాబీ తీర్థం పుచ్చుకున్నా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మండలంలో పార్టీని ఒంటి చేత్తో నిలిపిన విషయం ఇవన్నీ జయరాం రెడ్డికి అనుకూలం. జయరాం రెడ్డికి కాకుండా దరఖాస్తు చేసుకున్న వాళ్ళలో ఎవరికి ఇచ్చినా ఇంకొకరికి అసంతృప్తి చెలరేగే అవకాశం కలగకుండా ఉండేందుకు అధిష్టానం కూడా మళ్ళీ జయరాం రెడ్డికే అవకాశం ఇస్తుందని పార్టీ కార్యకర్తలలో చర్చ జరుగుతుంది.

# ఓంకార్ నిర్మించిన ఎంసీపీఐ పేరుతో కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**వరంగల్ మే24 (నినాదం న్యూస్ ) :** ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఐక్యతకు కృషి చేస్తుంటే స్వార్ధ ప్రయోజనాల కోసం ఎం సి పి ఐ పేరుతో మహాసభ నిర్వహించడం సరైంది కాదని తక్షణమే అలాంటి పద్ధతులు మానుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ నిర్మించిన ఎంసిపి, ఎంసిపిఐ , ఎంసిపిఐ(యు) పార్టీలను పార్టీ కార్యక్రమానికి క్రమశిక్షణకు కట్టుబడి నిర్మాణాయుతంగా నిలబడిన వారసులకు మాత్రమే ఉచ్చరించి ఉపయోగించుకునే అర్హత ఉంటుందన్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టుల ఐక్యత రిత్యా ఎంసిపిఐ నుండి ఎంసిపిఐ(యు)గా అవతరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్నదని ఇతర కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత కోసం శక్తికి మించి కృషి చేస్తున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణకు లోబడకుండా వెలివేయబడి గత దశాబ్ద కాలంలో తమ ఇష్టానుసారంగా పనిచేస్తూ పాలక పార్టీలకు లొంగిపోతూ ఇప్పుడు మళ్లీ కొత్తగా మోర్తాల చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పార్టీ ప్రథమ మహాసభలంటూ ప్రజలను గందరగోళపరుస్తూ అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఎన్నో ఆశలు ఆశయాలతో ఆకాంక్షలతో నిర్మించిన పార్టీని వారి ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ నుండి విడిపోయిన వ్యక్తులు అందరిని ఐక్యం చేసే దిశలో ప్రత్యేక కృషి జరుగుతున్న సందర్భంలో ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా వరంగల్ లో చందర్ రావు లాంటి వ్యక్తులు ఎంసిపిఐ పేరుతో మహాసభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టుల ఐక్యత ఓంకార్ ఆశయాలపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎంసిపిఐ పేరుతో జరిపే మహాసభలను రద్దు చేసుకొని కలసి రావాలని కోరారు. లేకపోతే ఓంకార్ ప్రస్తావన లేకుండా ఫోటో వాడకుండా ఓంకార్ నిర్మించిన ఎంసిపిఐ పేరు తీసివేయాలని అలా జరగని పక్షంలో తగిన విధమైన కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. మార్క్సిస్టు పద్ధతులకు, ఓంకార్ కలలు కన్నా రాజ్యస్థాపనకు నిర్మాణాయుత పోరాటాలకు పార్టీ కార్యక్రమానికి కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎంసిపిఐ(యు) తగిన విధమైన గుర్తింపు గౌరవాన్ని ఇస్తుందని ఆదిశలో కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కంచ వెంకన్న నీల రవీందర్ కన్నం వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంబ బాబూరావు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సుంచు జగదీశ్వర్ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ రాజా సాహెబ్ ఐతం నాగేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య కలకోట్ల యాదగిరి మంద భద్రయ్య నలివెల రవి తదితరులతో పాటు వివిధ జిల్లాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టాంప్ పేపర్ల దందా..?

- రెట్టింపు ధరలకు విక్రయిస్తున్న స్టాంప్ వెండర్లు
- ప్రజలను దోచుకుంటున్న స్టాంప్ వెండర్లు





కోదాడ (నినాదం):స్టాంప్ వెండర్లు బాండ్ పేపర్ల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో దానిపై డబుల్ రేటు వసూలు చేసి, జనాల జేబు లకు చిల్లులు పెడుతున్నారు. వీరిపై పర్యవేక్షణ లేనందునే అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.భూములు, ప్లాట్లు, ఇళ్ల క్రయవిక్రయాలు జరగాలంటే ముందుగా బాండ్ పేపర్ కొనాలి. అడ్వాన్స్ ఇచ్చేటప్పుడు ఓసారి, అగ్రిమెంట్ చేసుకున్నపుడు మరోసారి, చివరకు రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు కూడా ఈ బాండ్‌పేపర్ కావాలి. ఇలా భూముల క్రయ విక్రయాలతోపాటు డబ్బులు అప్పుగా ఇచ్చేటప్పుడు కూడా బాండ్ పేపర్ మీద రాసుకుని సంతకాలు పెట్టించుకుని ఇస్తారు. అప్పుడే ఇరువురికీ నమ్మకం ఉంటుంది. అయితే వ్యాపారులు బాండ్ పేపర్ల కృత్రిమ కొరత సృష్టిస్తూ, అక్రమ దందా సాగిస్తున్నారు. రూ.50, రూ.100 బాండ్ పేపర్లపై అంతకు అంత అదనంగా వసూలు చేస్తున్నారు. రూ.100 బాండ్ కాగితాలు అసలే లేవంటూ రూ.200లకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారు. ఈ పేపర్లపై ఇదివరకు రూ.20 అదనంగా తీసుకునేవారు. ఇప్పుడు డబుల్ వసూలు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లాలో స్టాంప్ వెండర్లు తమ ఇష్టారీతిలో వ్యవహరిస్తూ స్టాంప్ పేపర్లను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను అడ్డంగా దోచుకుంటున్నారు. జిల్లాలో ప్రజలు తమ అవసరాల నిమిత్తం క్రయవిక్రయాలకై స్టాంప్ పేపర్లను కొనుగోలు చేద్దామని వెళితే స్టాంప్ పేపర్కు రెట్టింపు ధర తీసుకొని విక్రయిస్తు న్నారు. ఏ స్టాంప్ పేపర్ కొనుగోలు చేసినా దానికి రెట్టింపు ధర తీసుకోవడం జరుగుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 200 మంది స్టాంప్ వెండర్లు ఉన్నాయి. వీరిలో కొంత మంది ఇతర ప్రదేశాల్లో నివాసం ఉంటూ వేరే వ్యక్తికి లీజుకు ఇచ్చి నడిపిస్తున్నారు. లీజ్‌కు ఇచ్చిన దుకు ఏడాదికి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు వసూలు చేస్తున్నా రనే ఆరోపణలు ఉన్నా అధికా పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు.చిలుకూరు ఓ స్టాంప్ వెండర్ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అతడి పేరు మీద ఇక్కడ మరో వ్యక్తి బ్యాండ్ పేపర్లు విక్రయిస్తున్నాడు. ఈ వ్యవహారం ఏడాది కాలంగా జరుగుతున్నా నేటికీ అధికా రులు గుర్తించకపోవడం. స్టాంప్ వెండర్ లైసెన్స్ మీద విక్రయించే అవకాశం మరో వ్యక్తికి ఇచ్చినందుకు రూ.50 వేలు తీసుకుంటున్నట్లు సమాచారం. మునగాలకు చెందిన ఓ వ్యక్తి కోదాడ పట్టణంలో రూ.100 బ్యాండ్ పేపర్ కొనుగోలు చేసేందుకు వెళ్లగా.. సదరు వెండర్ రూ.150 ధర చెప్పడంతో మరో దగ్గరికి వెళ్లాడు. అక్కడ కూడా ఇదే ధర చెప్పడంతో రూ.150 చెల్లిం చాడు. ఇలా ఆ స్టాంప్ వెండర్ బ్యాండ్ పేపర్ల పేరుతో అక్రమంగా సంపాదిస్తున్నాడు. రూ.20, రూ.50 రూపాయల స్టాంప్ పేపర్ల విక్రయంలోనూ ఇలాగే అదనంగా సంపాదిస్తున్నారు.

**నేరుగా ఫిర్యాదు చేయండి:**
**ప్రకాశ్, ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రార్**

ప్రభుత్వం నిర్ణయించిన ధరకే స్టాంప్ వెండర్లు బ్యాండ్ పేపర్లు విక్రయించాలి. ధర పెంచి విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటాం. ఎక్కువ ధరకు విక్రయించే వారిపై నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలకు ఫిర్యాదు చేయవచ్చు. లైసెన్స్ లేకుండా బ్యాండ్ పేపర్లు విక్రయిస్తే వారిపైనా చర్యలు తీసుకుంటాం.

# పత్తి రైతులను దోపిడి చేసిన వ్యవహారంపై నిగ్గు తేల్చాలి

- అఖిలభారత కిషన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జి చంద్రయ్య



**ములుగు ప్రతినిధి, (నినాదం):** 2024 25 సంవత్సరంలో పత్తి రైతులను నిలువు దోపిడి పై సీసీఐ జిన్నింగ్ మిల్లులు వ్యవసాయ శాఖ అధికారుల పై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ త్వరగా నెగ్గు తేల్చాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోషాధికారి జి చంద్రయ్య డిమాండ్ చేశారు. 2024-25 సంవత్సరంలో ములుగు జిల్లాలో పత్తి పండించిన రైతులను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రాకుండా ఎం.ఎస్.పి రేటు రూజ7400 నుండి 7500 వరకు కేంద్ర జౌళి శాఖ సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. జిల్లాలో జిన్నింగ్ మిల్లులు వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సిసిఐ రైతులను నిలువు దోపిడీ చేసిందని, నేరుగా రైతులు పత్తి తీసుకు వస్తే అనేక కోరీలు పెట్టి తేమశాతం ఎక్కువ ఉన్నదని క్వాలిటీ లేదని ఇబ్బందులు పెట్టి ఖరీదు చేయకుండా వారు తీసుకొచ్చిన బండ్లను వెహికల్స్ లను రోజుల తరబడి అన్లోడ్ కాకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆయన వివరించారు. వారి ఇబ్బందులను తట్టుకోలేక రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు అమ్ముకోవడానికి ఇబ్బంది పడ్డారని. ఈ క్రమంలో మధ్య దళారీలైన గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహించి మిల్లు యజమానులు వ్యవసాయ శాఖ అధికారులు సీసీఐ అధికారుల కుమ్మక్కై దళారులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే రూ. 6000 కింటాకు 6200 కింటాకు రెండు కిలోల కటింగ్ తో పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారని ఆయన ఆరోపించారు. దళారులు తెచ్చిన ప్రత్తిని సీసీఐ అధికారులు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేశారని, దీనికి ప్రతిఫలంగా ఎమ్మెస్పీ ధర 7400 నుంచి 7500 కు రేటు పెట్టి సీసీ అధికారులు కొనుగోలు చేసినట్లు, కమిషన్లకు ఆశపడి సీసీఐ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతుల పేరుతో పత్తి అమ్ముకునే విధంగా అనుమతి పత్రాలను జారీ చేశారని తెలిపారు. వ్యవసాయక అధికారులు జిన్నింగు మిల్లు వ్యవసాయ శాఖ సీసీఐ ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారని, ఈ దోపిడీ అరికట్టడంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఇష్టానుసారంగా రైతులు దగబడ్డారన్నారు. ఇంత దోపిడీ జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంక్వయిరీ కమిటీ వేశారని, ఆ కమిటీ పారదర్శకంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అధికారులు జిన్నింగు మిల్లు యజమానులపై పీడీ యాక్ట్ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, తెలంగాణ
25 మే 2025


## మూలవిరాట్ రూపంలో స్వామివారి దర్శనం



**అల్వాల్, మే ఏంటి 24 (నినాదం న్యూస్):** అలంకారాలకు నిలయంగా పేరుగాంచిన దేవాదాయ ధర్మాదాయశాఖ అధ్వర్యంలోని ఆనంద్ బాగ్ చేవరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నేటి శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మూలవిరాట్. పంచదార చిలకలతో అలంకరించుకొని భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ అలంకరణలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు స్వామి నీ రూపం మధురం, నీ నామం మధురం, నీ చుట్టూ ఉన్న చిలకలు కూడా పంచదార చిలకలుగా మారిపోయాయేమో అనే తీరుగా మాకు దర్శనం అందించావని భక్తి పారవశంతో పరవశించిపోయాఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు మాట్లాడుతూ వైకుంఠ నివాసుడికి అలంకారమంటే ప్రియం, ఆ స్వామికి మన ఆలయంలో నిత్యాలంకరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

## కాలనీల అభివృద్ధే నా ధ్యేయం

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, మే 24 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం డివిజన్లోని బాలాజీ ఇన్క్లేవ్. కాలనీలలో కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహిస్తూ కాలనీవాసులతో సమస్యలు తెలుసుకున్నారు. సి సి రోడ్డు జరుగుతున్న పనులను పరివేక్షించారు. మాజీ ఎమ్మెల్యే హనుమంతన్న సహకారంతో డివిజన్ అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు

## జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎస్ఐ శంకర్‌ను పట్టుకున్న ఏసీబీ అధికారులు

- ఎస్ఐ శంకర్‌ను విచారిస్తున్న ఏసీబీ అధికారులు





**కుత్బుల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శంకర్ పై ఏసీబీ అధికారులు శనివారం వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్టలో శుభకార్యాలకు కావలసిన బ్యాండు బాజా ఓ వ్యక్తి నిర్వహిస్తున్నారు. బ్యాండ్ బాజా నిర్వహిస్తున్న సదరు వ్యక్తిపై గత కొద్ది రోజుల క్రితం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో సౌండ్ పొల్యూషన్ సెక్షన్ల కింద ఎస్ఐ శంకర్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు అనంతరం బ్యాండ్ సౌండ్ పరికరాలను పోలీసులు సీట్ చేశారు. సీజ్ చేసిన బ్యాండ్ పరికరాలను తిరిగి బ్యాండ్ యజమానికి ఇచ్చేందుకు ఎస్ఐ శంకర్ 15 వేల రూపాయలు ఇస్తేనే బ్యాండ్ పరికరాలు ఇస్తానని షరతు విధించాడు. బాధితుడు ఎంతగా బ్రతిమాలిన ప్రయోజనం లేకపోవడంతో విసిగిపోయిన బ్యాండ్ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఎస్ ఐ శంకర్ కు ఇవ్వవలసిన 15 వేల రూపాయలు బాధితునికి స్వయంగా ఏసీబీ అధికారులు ఇచ్చి ఎస్ఐ శంకర్ వద్దకు పంపించారు. శనివారం బ్యాండ్ యజమాని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్ఐ శంకర్ కు అడిగిన 15000 రూపాయలను ఎస్ఐకి అందజేశాడు. అవినీతికి పాల్పడుతున్న ఎస్ఐ శంకర్ ని పట్టుకొనుటకు ఏసీబీ అధికారులు వెంటనే దాడి చేసి బాధితుల ద్వారా తీసుకున్న పదిహేను వేల రూపాయలను స్వాధీనం చేసుకొని శంకర్ ను అదుపులోకి తీసుకున్నారు. బ్యాండ్ బాధితుని ద్వారా 15 వేల రూపాయల లంచం తీసుకుంటున్న ఎస్సైని ఏసీబీ అధికారులు విచారిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ఎస్ఐ శంకర్ చేస్తున్న అవినీతి బాగోతానికి సంబంధించిన పూర్తి వివరాలు ఏ సిబి అధికారులు పూర్తిగా వెల్లడించలేదు.

# నేడు గ్రామ పాలన అధికారులకు పరీక్ష

- జిల్లా నుండి అర్హులైన విఆర్ఓలు 52 మంది హాజరవుతున్నారు
- ఏర్పాట్లపై సమీక్షించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి, మే25,(నినాదం న్యూస్):** గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నేడొక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25 న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారుఅభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733 720 990 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి ఇంటి కల సాకారం



- ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు
- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

**మహేశ్వరం, మే 24 ( నినాదం న్యూస్):** అనుమాస్ పల్లి,సలార్ పూర్, ఎక్వాయి పల్లి లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్ లతో కలిసి స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కార్యదర్శుల లతో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసి లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గుపోసి పూజలు చేసి ఇంద్రమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుండి ఇండ్లు లేని నిరుపేదలు ఎదురుచూసివిసిగి వేసారి పోయారని ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సర్కారు కొత్తగా ఇండ్లు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తూ సంతోషించేస్తున్నారని మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో ఇండ్లు నిర్మించుకొని బిల్లులు తీసుకోవాలని శ్రీనివాస్గౌడ్ కోరారు ఇండ్లు రాని వాళ్ళు బాధపడకుండా నిరుత్సాహ పడొద్దని త్వరలోనే దాపాల వారీగా అందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అనుమాస్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్ సాలార్పూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఎక్వాయి పల్లి మాజీ ఎంపిటిసి ఉమాపతి ఎంపీటీసీ %జుఖుఎం% డైరెక్టర్ చేగురి వెంకటేష్ మాజీ ఎంపీటీసీ గురిగాళ్ల లక్ష్మయ్య నాయకులు రామకృష్ణ, కేశవులు, జగన్ గౌడ్, లకపతి నాయక్, రాజు మోహన్ సుమన్ శంకరయ్య పద్మాకర్ గౌడ్, మల్లేష్, రవి భాను కిరణ్, ఫణీంద్ర, మోహన్ నాయక్, తర్యా నాయక్, శ్రీశైలం, ఇక్బాల్, శ్రీను,మధు, అజీజ్ బాబు,సభవత్ రమేష్,మహమ్మద్ చోటే సభవత్ మల్లేష్ గంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం

**మహేశ్వరం, మే 24 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అని మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ కాలనీ పరిధిలోని భారత్ గోర్ బంజారా సేవ సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడారు... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణను అవినీతి ఆశ్రిత పక్షపాతం బంధు ప్రీతితో అస్తవ్యస్తం చేసిన మాజీ కెసిఆర్ కే దక్కాలన్నారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ దుర్మార్గం పాలన ఆత్మగౌరవం సామాజిక న్యాయం స్వయం పరిపాలన నీళ్లు నిధులు నియామకాలు ఇంటికో ఉద్యోగం కుదరగొట్టిన కేసీఆర్ తన ఫామ్ హౌస్ లోనే నీతులు జేబులోకి నియమాలు తన ఇంట్లోకి తన సామాజిక వర్గానికి కూడా పెట్టాడని వాపోయారు. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలియదా మొదటిసారి కేసీఆర్ మంత్రివర్గంలో మహిళలకు చోటు ఇవ్వకపోవడం సామాజిక న్యాయానికి పాటించకపోవడం బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు ఇరవై ఒక్క శాతాన్ని తగ్గించడం రాష్ట్రంలోని విచ్చల విడిగా అవంతి జరుగుతుంటే తమకు కూడా అవనితిలో మునిగిన కవిత గారు సామాజిక నేమ్ భౌగోళిక తెలంగాణ వచ్చింది కానీ సామాజిక తెలంగాణ రాలేదని మాట్లాడడం దయ్యాలు వేదాలు వాటిలించినట్లు కవిత మాటలు వినిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా దేవదాయల భూములు సీలింగ్ భూములు గోల్డ్ స్టోన్ ప్రసాద్ నయాం భూమి చివరకు కాంగ్రెస్ ప్రభుత్వం జమానాలు పేదలకు పంచిన అసైన్డ్ భూములపై సైతం తన కుటుంబం కోసం కిలగిన కొట్టుకుంటూ సంపాదించిన లక్షల కోట్ల అక్రమం సంపాదనతో కెసిఆర్ కుటుంబంలోని అధిపత్యం కోరుకు నాటకాలు చేస్తూ వారి అకృత్యాలు అవనితిపై జరిగే విచారణలను డైవర్ట్ చేయడానికి ప్రజలు దృష్టికి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కవిత డ్రామాను విజ్ఞులైన తెలంగాణ వాదులు గుర్తించాలి ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అమలు చేయబడుతున్న హామీలను జరుగుచున్నాయి అభివృద్ధిని విదేశా పెట్టుబడులను ఆకర్షించేందుకు చేస్తూ నా కృషిని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కెసిఆర్ ఆడుతున్న డ్రామా లోని భాగమే కవిత మాటలు వినిపిస్తున్నాయన్నారు. విచారణకు భయపడి ఇలాంటివి సృష్టించే వ్యక్తి కెసిఆర్ అని దుయ్యపట్టారు.



## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యాబోధన జరగాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రాము

**మల్లాపూర్, మే 24 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలో జరుగుచున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యా బోధన జరిగినప్పుడు మన వృత్తికి న్యాయం చేసిన వాళ్లమవుతామని అన్నారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మారాయని పాఠశాలలో ఇంగ్లీష్ మాట్లాడడం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఎమ్మార్సీ సిబ్బంది, మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం అందజేస్తున్న మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం మే 24 (నినాదం న్యూస్):** గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిరుపేదలకు అండగా నిలిచారని వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 20వ, 31వ డివిజన్లకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన ఆర్థిక సహాయంలో భాగంగా ఇళ్లు మంజూరు పత్రాల పంపిణీకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్స్ వంగేటి ప్రభాకర్ రెడ్డి పెద్దబావి సుదర్శన్ రెడ్డి హాజరై పంపిణీ చేశారు. మాజీ మేయర్ మాట్లాడుతూ.. పేదలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయలు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు ముందుగా లక్ష రూపాయల విడుదల చేసి దఫాలుగా మిగతా మొత్తం నేరుగా లబ్దిదారునికి అందజేస్తుందని అన్నారు. నిజమైన నిరుపేదలకే ఈ ఇండ్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల జీవితాలు బాగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నారాయణ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, పెద్దబావి బాబు, నయనా చారి, సోమేష్ నాయక్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, వికాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవాలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్



**జవహర్‌నగర్, మే 24 (నినాదం న్యూస్):** ఈనెల 31న టీజేఎఫ్ నిర్వహించే రజతోత్సవ వేడుకను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా..అధ్యక్షులు బొమ్మ అమరేందర్ పిలుపునిచ్చారు. జిల్లా పరిధి లోని జవహర్ నగర్ కార్పొరేషన్ స్థానిక ప్రెస్ క్లబ్ నాయకులు గుమ్మడివెల్లి సత్యానారాయణ.ఈగ నాగేంద్రబాబు ,టీజేఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల గోడ పత్రికను జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఫ్ రజోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంతవరకు 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించింది. తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ యూనియన్ కీలక పాత్ర పోషించింది. వివిధ రాజకీయ పార్టీలను, ప్రజా. సంఘాలను ,విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించింది. అని గుర్తు చేశారు ఇలాంటి ఎన్నో విషయాలు మరోసారి తెలియ చెప్పడానికి హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవాలు నిర్వహిస్తున్నారు కావున పెద్ద ఎత్తున జర్నలిస్టులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుమ్మడివెల్లి సత్యనారాయణ,,ఈగ నాగేంద్రబాబు పోరండ్ల గిరి సత్యనారాయణ పెద్ది రమేష్ గౌరీ శంకర్,శంకరాచారి, సాగర్ వెంకటేష్ కుర్రోళ్ళ మధు మధు కాసుల నరేష్ గాదరి స్వామి కుంచెలరాము, భవాని శంకర్, గంగాధర్ చారి, నరసింహ చారి, రమేష్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.